



గజ గజ వణికిపోయే వారికి వెచ్చదనపు హాయి అభయ

నిన్నటి రాత్రితో మా రెండు రోజుల అభయ హంట్ ది వింటర్ సేవా ప్రయాణం ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగస్వాములమయ్యామనే తృప్తి మా మనసులకు మాటలకందని స్వాంతనను ఇచ్చింది. వింటర్ మొదలైనప్పటి నుంచీ

"అభయ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఈ మహత్తర కార్యక్రమంలో మేము పాల్గొనలేకపోతున్నామే" అనే చిన్న దిగులు మనసులో ఉండేది.

కానీ స్వామీజీతో ఆన్లైన్లో కలిసినప్పుడు

మీరు చేయాలి...మీరు కొన్ని దుప్పట్లు తీసుకోండి అని ఆయన విశ్వాసంతో అప్పగించిన బాధ్యత మాకు సేవ చేసే అదృష్టంగా మారింది.

రెండు రోజుల వ్యవధిలో నేను, నా విద్యార్థి వంశీ కలిసి ఈ పంపిణీని పూర్తి చేయగలిగాము. సేవ మా ఇద్దరికీ ఎంతో సంతృప్తినిచ్చింది. ఎందుకంటే వ్యక్తిగతంగా మేము చేయలేని సేవను అభయ సంస్థ ద్వారా చేయించే అవకాశం కల్పించారు.

ఫుట్‌పాత్‌పై గోనెసంచి కప్పుకుని ఉన్న వారిని…లేదా అసలు ఏమీ లేకుండా చలిలో వణికి పోతున్న వారిని చూసినప్పుడు మనసు చలించి పోయింది.  దుప్పట్లు కప్పుతున్నప్పుడు… వారికి మెలుకువ వచ్చి కళ్ళు తెరిస్తే… వారి కళ్లలో కనిపించిన ఆ కృతజ్ఞత భావం, ఆనందం మా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

ప్రతిసారి నాకు అనిపిస్తుంది,

స్వామీజీకి ఇలాంటి ఆలోచనలు ఎలా వస్తాయి? వచ్చిన ఆలోచనను వెంటనే కార్యాచరణలోకి తేవడం అభయకు మాత్రమే ప్రత్యేకం. ఈ కార్యక్రమమే కాదు,

ప్రతి సేవా కార్యక్రమంలో అందరూ తమ హృదయాన్ని పెట్టి నడిపిస్తారు.

ఇలాంటి సేవకు అవకాశం కల్పించిన అభయ ఫౌండేషన్ కు హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు. మీతో పాటు

మరిన్ని మంచి కార్యక్రమాల్లో

మేము కూడా భాగస్వాములం కావాలని

ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ

ముందుకు సాగుతున్నాము.

లక్ష్మీ & వంశీ, హైదరాబాద్